# జర్నలిస్టుల డిమాండ్స్ డేను విజయవంతం చేయండి

### ఐజేయు జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో

ఈ నెల 23న, శనివారం నాడు నల్గొండ జిల్లా జర్నలిస్టుల డిమాండ్ డేను విజయవంతం చేయాలని టీయుడబ్ల్యూజే జిల్లా కమిటీ అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాలలో జర్నలిస్టుల ప్రధాన రాజకీయ పార్టీల బాధ్యులకు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్ధులకు వినతి పత్రాలు ఇచ్చి నిరసన తెలుపాలని కోరారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం 23, మార్చి 2024 పేజీలు - 8


# ఎన్నికలను శాసిస్తున్న సోషల్ మీడియా...?

**– ప్రత్యేక టీంలను రంగంలోకి దించుతున్న అభ్యర్థులు**

**– ప్రచార స్టైల్‌ను మార్చేసిన నేతలు...**

**– అన్నీ పార్టీల్లో సోషల్ మీడియా వింగ్‌లు**

**– నిఘా పెంచిన ఎన్నికల సంఘం**




నల్గొండ ఉమ్మడి జిల్లా బ్యూరో: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సోషల్ మీడియా శాసిస్తుంది. పత్రికను సైతం డిజిటల్, స్మార్ట్ ఎడిషన్లను ప్రారంభించాయి. వెబ్‌న్యూస్ ఇక చెప్పనవసరం లేదు. 2019 పార్లమెంట్ ఎన్నికలు ఒక ఎత్తు అయితే 2024లో నిర్వహించే ఎన్నికలు మరో ఎత్తు. నేతల ప్రచార స్టైల్‌ను మార్చేశారు. గతంలో మైకులు, జెండాలు పట్టుకొని ప్రసంగాలు ఇచ్చేవారు. కానీ ప్రస్తుతం త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా ప్రచారం నిర్వహించేందుకు అన్ని పార్టీలు ఓ ప్రత్యేక సోషల్ మీడియా వింగ్‌ను ఏర్పాటు చేసుకొని ముందకు సాగుతున్నాయి. ఏప్రిల్ 25వ తేదిన నామినేషన్లు వేసేందుకు చివరి తేది కాగా అభ్యర్ధులను కొన్ని ప్రధాన పార్టీలు ఇంకా ప్రకటించలేదు. అభ్యర్థి ఎవరనేది ప్రజల్లో ఉత్కంట నెలకొంది. గతంలో గ్రామాలకు వెళ్లి ప్రజల్లో మైకులు పట్టుకొని ప్రసంగాలు చేస్తూ హామీలు ఇచ్చేవారు. ఇప్పుడు అదంతా సోషల్ మీడియానే చూసుకుంటుంది. ప్రచారం అయినా, విమర్శలు అయినా, ఎన్నికల హామీలు అయినా ఇంట్లో కూర్చోనే ఓటర్లను తమవైపుకు తిప్పుకోవాలనే ఆలోచనతో రాజకీయ నాయకులు ఉన్నారు. కొందరు నేతలు ప్రత్యేకంగా సోషల్ మీడియా టీం లను ఏర్పాటు చేసుకొని రోజువారి కార్యక్రమాల వివరాలు, ప్రజలతో కలిసి ఉండే సందర్భాలను సోషల్ మీడియాలో అప్‌డేట్ చేసేందుకు సిద్దమవుతున్నారు. ఎన్నికల పోలింగ్ మే 13 తేదిన జరగనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలు అభ్యర్ధులను ఎంపిక చేసేందుకు సిద్దమయ్యారు. అభ్యర్ధులను ప్రకటించడమే తరువాయి అన్నట్లు సోషల్ మీడియా టీం లను ఇప్పటికే ఏర్పాటు చేసుకున్నారు. ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఇప్పటికే ప్రత్యేకంగా సోషల్ మీడియా వింగ్‌లను ఏర్పాటు చేసుకున్నాయి. పార్టీ కార్యకలాపాలు, ప్రచార వివరాలను అన్నింటిని ఈ వింగ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఆయా పార్టీలకు మైలేజ్ తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. కొందరు నేతలు తన సోషల్ మీడియా ఖాతాలను సొంతంగానే ఆపరేట్ చేస్తున్నారు. ఓటర్లను తమవైపుకు తిప్పుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలన్నీ ఇప్పుడు సోషల్ మీడియాపైనే ప్రధానంగా ఆధారపడ్డాయి. పార్టీలు, అభ్యర్ధులు, ప్రత్యేకంగా సోషల్ మీడియా టీంలను నియమించుకున్నాయి. ఉమ్మడి జిల్లాలోని యాదాద్రి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో సీపీఎం పార్టీ అభ్యర్థి జహంగీర్ పోటీ చేస్తున్నాడని ప్రకటించినప్పటికి ఆయన ఇప్పటివరకు సోషల్ మీడియాలో ఎక్కడా కనిపించడం లేదు. పార్టీల అభ్యర్ధులు ప్రత్యేకంగా సోషల్ మీడియా టీంలను నియమించుకొని లక్షల రూపాయలను ఖర్చుపెట్టి ఆఫీసులను అద్దెకు తీసుకుంటున్నారని తెలుస్తుంది. సోషల్ మీడియాలో రాజకీయాలపై అవగాహన, అనుభవం అనే విషయాలపై ఎక్కువగా దృష్టిపెట్టి ప్రత్యర్ధులను టార్గెట్ చేయడానికి,

మిగతా 2లో

# ఉపాధి పనులు మందగమనం

**తగ్గిన హాజరు**

**పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కరువు**

**డబ్బులు సైతం సకాలంలో అందక ఇబ్బంది**



శాలిగౌరారం మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి నిరుపేదలకు పనులు కల్పించాలనే ఉద్దేశంతో ఉపాధీ హామీ పథకానికి శ్రీకారం చుట్టారు. సకాలంలో డబ్బులు అందించకపోవడం కూలీ గిట్టుబాటు కాకపోవడం, మండుటెండలో రెండు పూటల పనులు చేయాలని నిబంధన వల్ల కూలీలు ఎక్కువ సంఖ్యలో హాజరు కావడం లేదు. గతంలో వేసవి భత్యం ఇచ్చేవారు ప్రస్తుతం అది నిలుపుదల చేయటంతో వారిలో ఆసక్తి తగ్గిపోయింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిపోసిన పథకంగా ఈజీఎస్ ఎంతో ఖ్యాతి గడించింది. శాలిగౌరారం మండలంలో 12840 జాబ్ కార్డులు ఉన్నాయి. చేసేందుకు పనులు ఉన్నాయి. మార్చి నెల పూర్తి కావచ్చినా గ్రామాల్లో ఉపాధిహామీ పనులు పూర్తిస్థాయిలో ఉపందుకోవడం లేదు. పంటకాలువలు,

మిగతా 2లో

# మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళికలు

**పరిశోధన సంచాలకులు డా॥ పి. రఘుమారెడ్డి**

నల్గొండ జిల్లా బ్యూరో: మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళికలు వేసుకొని జాగ్రత్త చర్యలపై దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని పరిశోధన సంచాలకులు డా॥ పి. రఘుమారెడ్డి తెలిపారు. ప్రొఫేసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, నల్గొండ జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ద క్షిణ తెలంగాణ మండల పరిశోధన, విస్తరణ సలహా సంఘం సమావేశం రెండవ రోజు శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా సంచాలకులు రఘుమారెడ్డి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా పంటల ప్రణాళికలు వేసుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఆపత్కాలంలో వేసుకోవలసిన పంటలలో తీసుకోవాలసిన జాగ్రత్త చర్యల గురించి వివరించారు. ప్రపచం నీటి దినోత్సవంను పురస్కరించుకొని వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డా॥ వి. సుధారాణి, వాటర్ ఫర్ ఫేస్ వీడియోను ఆవిష్కరించారు. అనంతరం డా॥ కె. అనిల్ కుమార్, డైరెక్టర్ నీటి సాంకేతిక పరిజా నం, వ్యవసాయంలో నీటి ప్రాముఖ్యతను, నీటి సంరక్షణ అంశాన్ని వివరించారు. రెండు రోజులుగా పరిశోదన కార్యక్రమ సమావేశంలో పాల్గొన్న రైతులు శాస్త్రవేత్తలు, వ్యయసాయ అధికారులను 11 బూతులుగా విభజించి ద క్షిణ తెలంగాణ మండల రైతులు ఎదుర్కుంటున్న సమస్యలను అంశాల వారీగా చర్చించి రాబోయే సంవ త్సర కాలంలో పరిశోధన, విస్తరణ విభాగాలలో పొందుపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ తెలంగాణ మండల సహ పరిశోధన సంచాలకుటు డా॥ ఎం. మల్లారెడ్డి, వివిధ పంటలు, విభాగాల ప్రధాన శాస్త్రవేత్తలు, జిల్లా వ్యయసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు, శాస్త్రవేత్తలు, యూనివర్సిటి అధికారులు, ఎన్జీవో ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# “విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్”లో గర్ల్స్ ఎంపవర్మెంట్ త్రు ఎడ్యూకేషన్




భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రముఖ విద్యా సంస్థ “విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్”లో విద్యార్థులకు గర్ల్స్ ఎంపవర్మెంట్ ఎడ్యూకేషన్ సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గోన్న ప్రముఖ ప్రయాణికుడు బిజ్జు బిపి మాటలాడుతు దేశ పర్యటలో భాగంగా ఇప్పటికి 82 రోజుల నుండి ప్రయాణిస్తు ఇక్కడికి చేరినాని, విద్యార్థిని, విద్యార్థులకు అధికారం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి, విద్యార్థులకు మానసిక, శారీరక,ఆర్థిక మరియు సామాజికంగా ఉన్నటువంటి అధికారాలను వివరించారు. ఈ కార్యక్రమములో స్కూల్స్ చైర్మన్ పగిడాల డా॥జలంధర్,రోటరీ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు పి.కొండల్‌రెడ్డి, సెక్రటరీ మొహమ్మద్ అనీస్ తదితరులు పాల్గోన్నారు.

# చామల కిరణ్ కుమార్‌రెడ్డికి ఎంపీ టికెట్ ఇవ్వాలి

## – హీరేకార్ శ్రీను



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి పార్లమెంట్ సీటును చామల కిరణ్ కుమార్‌రెడ్డికి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు హీరేకార్ శ్రీను ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా మాటలాడుతు గత అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్న చామల కిరణ్ కుమార్‌రెడ్డికి భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని అందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పనిచేసి గెలిపించుకుంటామని తెల్పారు. ఈ కార్యక్రమములో ఎండీ కరీం,నరేంద్ర, రమేష్,పండు తదితరులు పాల్గోన్నారు.

# నీటిని వృదా చేయకండి

## – రాబోయో తరాలకు నీరు ఒక సంపద

భువనగిరి మేజర్‌న్యూస్ః నీరులేనిదే సమస్త జీవ కోటికి మనుగడలేదని భువనగిరి మండల పరిదిలోని చందుపట్ల గ్రామములోని అంగన్వాఢీ టీచర్ భాగ్య అన్నారు. ప్రపంచ జలదినోత్సవంను పురష్కరించుకుని అంగన్వాఢీ చిన్నారులచే ప్లకార్డులతో వివరించినారు. ఈ సందర్భంగా ఒక్కప్పుడు పుష్కలంగా దోరికే మంచినీరును అభివృద్ది పేరిట కలుష్యతం చేస్తున్నారని అన్నారు. అవసరం మేరకే నీటిని ప్రజలు వాడుకోవాలని తెల్పారు. నీటి వృదాను ఆరికట్టాలని పిలుపునిచ్చారు. ఎప్పటికప్పుడు కూళాయిలను మరమత్తులు చేయాలని,ప్రజలు నీటిని వృదాగా పోనివ్వరాదని, పల్లుతోముకుంటున్న సమయంలో,స్నానం చేస్తున్న సమయంలో,బట్టలు ఉతుకుతున్న సమయంలో, ఇతర పనులలో కూడ నీటిని వృదాగా చేస్తున్నామని, వాటిని ఆరికట్టవలసిన అవసరం ఎవతైన ఉన్నదని తెల్పారు. ఈ కార్యక్రమములో తల్లులు సంతోష,మౌనిక, సరిత, శ్వేత, అండాలు, కిష్టయ్య, అనిత,పిల్లులు పాల్గోన్నారు.



# శ్రీమంతం, అన్నప్రాసాదాలు చేసిన అంగన్‌వాడీ టీచర్లు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రపంచ జల దినోత్సవం, పోషణ్ అభియాన్‌లో భాగంగా భువనగిరి పట్టణంలోని కుమ్మరివాడ కాలనీలోని అంగన్వాఢీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసాధంను, మిల్లెట్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు అర్బన్ టు నర్మద,టీచర్లు ఎం.సరస్వతి, మహేశ్వరీ, సుమలత, లలిత,వసంత రాణి,నాగమణి, అయాలు, చిన్నారులు, తల్లులు పాల్గోన్నారు.

# పేదింటి ఆడపల్లి పెళ్లికి ఆర్థిక సాయం



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : శాలిగౌరారం గ్రామ పంచాయతీ పరిధిలో బాలిశెట్టి గూడెం గ్రామంలోని నిరుపేద కుటుంబం అయినటువంటి చిల్లంశెట్టి శోభ-శంకరయ్య కుమార్తె మహేశ్వరి వివాహానికి రూ. 20116 చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటు పలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమరం రెడ్డి, బండిపెల్లి కొమురయ్య, బుడిగె శ్రీనివాస్, చింత ధనుంజయ్, తోట్ల పుల్లయ్య, బొల్లికొండ గణేష్, బట్ట శ్రీనివాస్, చిల్లంశెట్టి యుగంధర్, సాయి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను శాసిస్తున్న సోషల్ మీడియా...?

(మొదటిపేజీ తరువాయి)

తమ తరుపున ప్రచారం చేయడానికి సోషల్ మీడియానే వాడేసుకుంటున్నాయి. పార్లమెంట్ అభ్యర్థులు ఏ పార్టీకి చెందిన వారైనా ప్రచారం కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టేందుకు వెనుకాడడం లేదు. డిమాండ్‌కు తగ్గట్టు డిజిటల్, పొలిటికల్ మార్కెటింగ్ ఏజెన్సీలు నియమించుకుంటున్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు తమ క్లయింట్స్ దగ్గర ఒక్కో నేత దగ్గర కోట్ల రూపాయలు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ప్రచారానికి ఎన్ని రకాల అవకాశాలు ఉంటే అన్ని రకాల అవకాశాలు ఉపయోగించుకుంటున్నారు. పార్టీ అభ్యర్థులు ప్రచారాన్ని ప్రత్యక్షంగా, పరోక్షంగా కొనసాగిస్తున్నారు. సమాజంలో ఇప్పుడు ప్రజల అరచేతిలో స్మార్ట్‌ఫోన్‌లు ఉపయోగిస్తున్నారు. ఇదే ఇప్పుడు బీజీగా ఓటర్లకు చేరువ య్యేలా చేస్తుంది. సోషల్ మీడియాలో ప్రచారం ఓటర్లను ఆకర్షించేందుకు ప్రధాన భూమికను పోషిస్తున్నాయి. నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటర్లు 1490431 మంది ఓటర్లు ఉండగా యాదాద్రి భువనగిరి 1818000 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. అయితే ఈ ఓటర్లందరికి ప్రధాన పార్టీలు ఎక్కువగా సోషల్ మీడియా ద్వారా ప్రచారాన్ని అందించేందుకు వివిధ రకాలు ఏజెన్సీ వింగ్‌లను ఏర్పాటు చేసుకొని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

# ఉపాధి పనులు మందగమనం

(మొదటిపేజీ తరువాయి)

చెరువుల్లో పూడికలు తీత పనులు, ప్రస్తుతం ఎక్కువగా సాగుతున్నాయి. ప్రతి గ్రామ పంచాయతీలో 200 మంది కూలీలకు పని కల్పించాలనే లక్ష్యంతో క్షేత్రస్థాయిలో సిబ్బంది కృషి చేస్తున్నా, కూలీలు మాత్రం తక్కువ సంఖ్యంలో పనులకు వస్తున్నారు. ఎండ నుంచి ఉపశమనానికి నీడ వసతి, చల్లని తాగునీరు, ప్రతమ చికిత్స కిట్టు ఇవేమి కనిపించడం లేదు. ఉపాధి హామీ పథకం మండలంలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. వేతనం తక్కువగా రావడంతో వ్యయసాయ పనులకు వెళితే అధిక కూలీ వస్తుండటంతో కూలీలు ఉపాధి పనులపై విముఖత చూపుతున్నారు. వ్యవసాయ పనులు పూర్తయితే ఆ సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

***తక్కువగా హాజరయ్యే గ్రామాలపై దృష్టి... జంగమ్మ ఎపిఓ***

ఉపాధి హామీ పనుల్లో కూలీలు తక్కువగా హాజరయ్యే గ్రామాలపై దృష్టి సాధించాం, కూలీలందరికి పని కల్పిస్తాం, ఈ నెలాఖరు నాటికి ఉపాధి పనిదినాల లక్ష్యంగా వందశాతం పూర్తి చేస్తాం.

# పోషకాహారంతోనే ఆరోగ్యం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పోషకాహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని అంగన్ వాడి సెక్టార్ సూపర్వైజర్ ఆర్.పద్మ అన్నారు. శుక్రవారం ఉదయం పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మహమ్మాయమ్మ కాలనీలోని అంగన్ వాడి సెంటర్లో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, తల్లులకు పోషక ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగం వాడి టీచర్లు కె పారిజాత, శోభ, వసంత, జంగమ్మ, శివరాణి, ఉమారాణి, భాగ్య, సువర్ణ, పావని, మనమ్మ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు లక్షల నగదు పట్టివేత

## డిటిఓ నల్గొండకు తరలింపు

## 50,000 అంతకుమించి ఉంటే సంబంధించిన పత్రాలు చూపించాలి

## ఎస్ఐ యాదయ్య



చింతపల్లి, మేజర్‌న్యూస్ : శుక్రవారం మధ్యాహ్నం సుమారు ఒకటి గంటల సమయంలో చింతపల్లి ఎస్ఐ వారి సిబ్బందితో కలిసి లోక్ సభ ఎన్నికల దృష్ట గడియ గౌరారం ఎక్స్ రోడ్ దగ్గర వాహనాలు తనిఖీ చేయుచుండగా వెల్దండ శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తన యొక్క మోటార్ సైకిల్ మీద ఐదు లక్షల రూపాయలు తరలించుచుండగా చింతపల్లి ఎస్ఐ వాహనాలు తనిఖీ చేయడం, అట్టి బ్యాగులో ఉన్నటువంటి ఐదు లక్షల రూపాయలను పట్టుబడి చేసి మధ్యవర్తుల సమక్షంలో పంచనామ నిర్వహించారు. వాటిని సేఫ్ కస్టడీ డిటిఓ నల్గొండకు చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య పంపించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, 50,000 అంతకన్నా నగదు తీసుకెళ్తే సంబంధించిన పత్రాలు చూపించాలని ఆయన అన్నారు.

# వ్యక్తి అదృశ్యం



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని మహాదేవ్ పూర్ గ్రామానికి చెందిన ఆకుల కృష్ణ అనే వ్యక్తి అదృశ్యం అయిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఎస్సై-2 అమర్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం ఆకుల కృష్ణ(55) పాల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. కుటుంబ సభ్యులతో చిన్నచిన్న గొడవల కారణంగా ఈనెల 19న మధ్యాహ్నం 3గంటల సమయంలో పొలం వద్దకు వెళ్లినట్టుగా వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆకుల కృష్ణ భార్య ఆకుల రేవతి బీబీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై-2 అమర్ సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఖాతాలను స్తంభింపచేయడం పిరికిపంద చర్య



మోత్కూర్, మేజర్‌న్యూస్ : బిజెపి పార్టీ తమ దగ్గర ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా ప్రతిపక్ష పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ ఖాతాలను స్తంభింపచేయడం పిరికిపంద చర్య అని, ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమే అని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్ ఒక ప్రకటనలో అన్నారు. రాహుల్ గాంధీ చేస్తున్నటువంటి న్యాయ యాత్ర ద్వారా వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక నరేంద్ర మోడీ, అమిత్ షా నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఖాతాలను స్తంభింపచేయడం వల్ల కాంగ్రెస్ పార్టీ గెలుపును అడ్డుకోలేరని అన్నారు. కార్పోరేటర్లకు తొత్తులుగా వ్యవహరిస్తూ రౌడీ రాజ్యం పేరుతో మాత్రమే బిజేపీ పాలన కొనసాగిస్తుందని అన్ని వర్గాల ప్రజలకు అర్థమైందని, ఆ భయంతోటి కాంగ్రెస్‌పార్టీ బ్యాంకు ఖాతాలను అడ్డుకున్నారని ఆరోపించారు.

# సీసీ కెమెరాల ఏర్పాటు



మోత్కూర్ మేజర్ న్యూస్: శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మోత్కూర్‌కి చెందిన ఎన్ ఆర్ ఐ నియోస్పోర్ట్స్ క్లబ్ యజమాని పోచం నారాయణ సహకారంతో 25000 రూపాయల విలువ గల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. దొంగతనాల నివారణకు, ఆలయ పవిత్రతను కాపాడేందుకు ఈ సీసీ కెమెరాలు ఎంతగానో దోహదం చేస్తాయని ఆయన తెలిపారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమాల కరపత్రాలు ఆవిష్కరించిన చైర్మన్




మోత్కూర్ మేజర్ న్యూస్: శ్రీ రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ కార్యక్రమ కరపత్రాలను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నర్సింహ్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ నెల 24 ఆదివారం రాత్రి తెల్లవారుజామున తెల్లారితే (సోమవారం) స్వామి వారి కళ్యాణంతో మొదలై ఏప్రిల్ 1వ తేదిన దీపోత్సవంతో ముగిసే బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆలయ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, సభ్యులు బుర్ర యాదయ్య, ఉయ్యాల అంజయ్య, బొల్లెపల్లి సీతయ్య, బీసు యాదగిరి, మొరిగాల రాజయ్య, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాప్టిస్ట్ చర్చిలో ఉపవాస దీక్షలు

## పాస్టర్ వి.ఏసయ్య



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో క్రైస్తవుల ఉపవాస దీక్షలు 33 రోజులుగా కొనసాగుతున్నాయి. పాస్టర్ వి.ఏసయ్య ఆధ్వర్యంలో దేశం కోసం, ఎన్నికల కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. వేసవిలో రైతుల కోసం, నీటి ఎద్దడి లేకుండా ఉండాలని ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు విందు ఏర్పాటు చేశారు. సంఘ భక్తులు భారీగా హాజరయ్యారు.

# కిట్స్‌లో ప్రేరణ సదస్సు





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రేరణ సదస్సు నిర్వహించినట్లు చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. వ్యక్తిత్వ వికాస నిపుణుడు, జెఎన్టీయూ ప్రొఫెసర్ డాక్టర్ కె వి జి బి మురలీకృష్ణ మాట్లాడుతూ భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి తగిన హితోపదేశం చేశారు. ఇందుకు అవసరమైన పద్ధతులు, సూత్రాలు, టెక్నిక్స్ పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, డైరెక్టర్ నాగార్జునరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌కు సన్మానం






మేళ్లచెరువు మేజర్ న్యూస్: హుజూర్‌గనర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, కస్తాల సైదలు, మాలమహానాడు హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షుడు, దగ్గుబాటి బాబురావు, హుజూర్‌నగర్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేడపంగు రాము సేవాదల్ యంగ్ బ్రీ గేడ్ సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ ముస్తఫా, హుజూర్‌నగర్ నియోజక వర్గం యూత్ ప్రచార కార్యదర్శి కస్తాల రవీందర్‌లు కలిసి మర్యాదపూర్వకంగా గజమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భగా కస్తాల సైదులు మాట్లాడుతూత ఆనాటి నుంచి ఈ నాటి వరకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు దళితుల పక్షాన అండగా నిలబడుతుంది. గత ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ కాలంలో ఎస్సీ సబ్లై నిధులు దుర్వినియోగం చేసిన సంగతి అందరికి తెలిసిందే. ఈనాడు కాంగ్రెస్ పార్టీ అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుందంటూ ఈ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం, ఇది రాజ్యం అంటు మాట్లాడడం జరిగింది.

# ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలుచేయాలి

## జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే







కోదాడ, మేజర్ న్యూస్ : ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అ ధికా ర ు ల న ు ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సరిహద్దుల్లో ఉన్న రామాపురం క్రాస్ రోడ్డు, గరికపాడు చెక్ పోస్టులను ఆయన ఎన్టీఆర్ రూరల్ డీసీపీ శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. నగదు, మద్యం తరలింపుతో పాటు అసాంఘిక కార్యక్రమాలపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బందికి సూచనలు, సలహాలిచ్చారు. వాహనాల తనిఖీని పరిశీలించారు. డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, నందిగామ ఏసీపీ రవికిరణ్, కోదాడ రూరల్ సీఐ రజితరెడ్డి, జగ్గయ్యపేట సీఐ జానకిరాములు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

**పదో తరగతి మెమో పోయినది**

సూర్యాపేట జిల్లా, అనంతగిరి మండలం, బొజ్జగూడెంతండ వాస్తవ్యురాలు గుగులోతు వెన్నెల, తండ్రి నాగేశ్వరరావు అను నేను తేది. 02-03-2024 ఆటోలో బొజ్జగూడెంతండ నుంచి అనంతగిరి గ్రామానికి జీరాక్స్ పనుల నిమిత్తం వెళ్తుండగా మార్గమధ్యలో నా 10వ తరగతి మెమో (రోల్ నెం. 1730105846) పోయనది. దొరికినవారు ఈ క్రింది నెంబర్‌కి సంప్రదించగలరని విజ్ఞప్తి.

**సెల్ : 95055 07795**

సూర్య



# ధన బలంతో ప్రజలను కొనాలని చూస్తుంది కాంగ్రెస్

## – బుల్లెట్ మాధురి చంద్ర



భువనగిరి మేజర్‌న్యూస్ః ధన బలంతో రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలను కొనలాని కాంగ్రెస్ పార్టీ ఎదురు చూస్తుందని, భారత ప్రజా స్వామ్యంపై కాంగ్రెస్ పార్టీ దాడి చేస్తుందని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధూరి చంద్ర అన్నారు. ఈ సందర్భంగా మాటలాడుతు కాంగ్రెస్ పార్టీకి వచ్చిన విరాళలను బిజెపి ప్రభుత్వం స్తంబింప చేస్తుందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను మాధూరి ఖండించారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారత ప్రదాని నరేంద్ర మోడి ఆశీస్సులను రాష్ట్రంపై ఉండాలని కోరినారు అని తెల్పారు. డబ్బును సీజ్ చేయడం కాదూ, ప్రజా సేవ చేస్తు ప్రజల మనస్సులను దోచుకోవాలని హితువు పలికినారు. కాంగ్రెస్ కంచ్‌కోటగా ఉన్న రాజస్దాన్, చత్తీష్‌గడ్ రాష్ట్రలను బిజెపి గెలిచినదని తెల్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుని రాహుల్ గాంధీని ప్రదాని చేయాలన్న కళ, కళాగానే ఉంటుందని, అదికూడ తెలంగాణలో కొన్ని పార్లమెంట్ సీట్లు వస్తే ప్రదాని కారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజస్దాన్, చత్తీసఃగడ్ ప్రజలే తగిన బుద్ది చేప్పినారని అన్నారు.

# నందికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

## చైర్మన్‌గా అన్నపూర్ణ, వైస్ చైర్మన్‌గా నాగరాణి





నాగార్జునాసాగర్ మేజర్‌న్యూస్ః మరో మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. నందికొండ మున్సిపాలిటీ చైర్మన్‌గా అన్నపూర్ణ, వైస్ చైర్మన్‌గా ఆదాసు నాగరాణి ఎన్నికయ్యారు. శుక్రవారం మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు, ఎన్నికల స్పెషల్ ఆఫీసర్‌గా నిర్వహించారు. నందికొండ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా స్థానిక పైలాన్ కాలనీ 8వ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ, వైస్ చైర్ పర్సన్ గా హిల్‌కాలనీ ఆరో వార్డుకు చెందిన ఆదాసు నాగరాణి విక్రమ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నూతన చైర్మన్ వైస్ చైర్మన్‌కు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నల్గొండ జిల్లా మాజీ జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ ఎన్నిక ప్రక్రియకు మాజీ చైర్ పర్సన్ అనూష శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ మందా రఘువీర్, ఏడవ వార్డు కౌన్సిలర్ నిమ్మల ఇందిర గైర్హాజరయ్యారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పదవ వార్డ్ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలకు కష్టకాలంలో అండగా నిలిచిన తిరుమలకొండ మోహన్ రావు కుమార్తె అన్నపూర్ణకు చైర్‌పర్సన్ పదవి లభించగా, హిల్ కాలనీకి చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అదాసు నాగరాణికి వైస్ చైర్మన్ పదవి లభించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషన్ డి. శ్రీనివాస్, 1వ వార్డు కౌన్సిలర్ మంగత నాయక్, 3వ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్, 5వ వార్డు కౌన్సిలర్ రమేష్ జి, 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, 10వ వార్డు కౌన్సిలర్ తిరుమలకొండ మోహన్ రావు, 11వ వార్డు కౌన్సిలర్ శ్వేతారెడ్డి, నాగార్జునాసాగర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, రంగారెడ్డి, ఉంగరాల శ్రీనివాస్, బాలాజీ నాయక్, శంకర్, ఫోటో సురేష్, పైలాన్ కాలనీకి చెందిన నాయకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్‌పై అవగాహన






గరిడేపల్లి మేజర్ న్యూస్ః ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ ఆదేశాల మేరకు గరిడేపల్లి పిఎస్ పరిధి గడ్డిపల్లి ఆధర్శ పాఠశాలలో జిల్లా షీ టీమ్స్, పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళల, విద్యార్థులు రక్షణ చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై అవగాహన క ల్పించారు. విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలి, లక్ష్యం కోసం కృషి చేయాలని గరిడేపల్లి ఎస్సై నరేష్ తెలిపారు. షీ టీమ్స్ ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ ఆధ్వర్యంలో మహిళ రక్షణపై పటిష్టంగా పనిచేస్తున్నామని, విద్యార్థులు సమస్యలు ఉంటే అధ్యాపకుల దృష్టికి, అధికారుల దృష్టికి తేవాలని, మానసిక ధైర్యం కలిగి ఉండాలని, సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గరి కావద్దు, వ్యక్తిగత వివరాలు, ఖ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డు వివరాలు, ఒటిపి వివరాలు, ఇతరులకు తెలవవద్దు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పోలీసు కళాబృందం వారు సాంస్కృతిక, జానపద కార్యక్రమాలతో సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ఆదర్శ పాఠశాల ఇంఛార్జీ ప్రిన్సిపాల్ భార్గవి, షీ టిం హెడ్ కానిస్టేబుల్స్ జాఫర్, యల్లారెడ్డి, పోలీస్ సిబ్బంది హెచ్‌సి సత్యనారాయణ, శ్రీనివాసరావు, భాస్కర్, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, చారి, క్రిష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బూర నర్సయ్య విజయం ఖాయం



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : భువనగిరి ఎంపీ అభ్యర్థి బూరనర్సయ్య గౌడ్ విజయం ఖాయమని మండల బిజెపి ప్రధానకార్యదర్శి చీర గణేష్ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బిజెపి 400కు పైగా సీట్లు సాధించి 3వ సారి ప్రధాని కావడం ఖాయమన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేసి గెలుపులో కీలకపాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్‌అధ్యక్షులు భాస్కర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు సంతోష్‌రెడ్డి, మండల నాయకులు ఫరిద మహేష్, వినోద్, పరమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో నగదు రూ. 50,000 మాత్రమే అనుమతి

## సీజ్ అయిన నగదు జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా పొందవచ్చు

## జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు




చివ్వెలం మేజర్ న్యూస్ః జిల్లా గ్రీవెన్స్ కార్యాలయంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎన్నికల నేపథ్యంలో సీజ్ అయిన నగదు విడుదల కోసం జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్‌లోని జి 38 రూమ్ నందు గ్రీవెన్స్ కమిటీ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో రూ. 50 వేల లోపు నగదును మాత్రమే తీసుకెళ్లేందుకు అనుమతి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ తెలిపారు. ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకొని వెళ్లవద్దని ప్రజలకు సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే ఆ మొత్తాన్ని సీజ్ చేసి జిల్లా ట్రెజరీలో జమచేస్తామని తెలిపారు. ఒకవేళ 10 లక్షలకు పైగా ఎక్కువ నగదు పట్టుబడి విడుదల కోసం సంబంధిత ఆదాయపు పన్ను అధికారులకు తెలియ పరిచి నగదు విడుదల కోసం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు, ఆధారాలు పొంది దరఖాస్తు చేసుకోవడానికి కలెక్టరేట్‌లోని జిల్లా గ్రీవెన్స్ కమిటీ కార్యాలయం ఏర్పాటు చేయనైనదని కలెక్టర్ తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఇంఛార్జీ జెడ్పీసీఈవో వి అప్పారావు నెంబర్ 837456622ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో వివి అప్పారావు, డిఆర్‌డివో మధు సూధన్ రాజ్, జెడ్పీ డిప్యూటీ సీఈవో శిరీష, ఎవో సుదర్శన్ రెడ్డి, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపురంలో ఘనంగా వేణుగోపాలస్వామి రథోత్సవం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కిష్టాపురం గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ రథోత్సవంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనీ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు కిస్టాపురం ఎంపిటిసి భీమనపల్లి సైదులు, మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మునుగుంట కిష్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పరమేష్, మునుకుంట్ల రాములు, హరీష్ కుమార్, శ్రీను, యాదగిరి, అరవిందు, వేణు, నరసింహా, అశోక్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపి ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

## జులకంటి రంగారెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కేంద్రం ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల ముఖ్య మంత్రులను, నాయకులను అరెస్టు చేసి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు భాజపా ప్రయత్నిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. కార్పొరేట్ సంస్థలపై ఐటి, ఈడి, సిబిఐ దాడులు చేయడంతో ఎలక్ట్రోల్ బాండ్స్ కొన్ని భాజపాకు వేల కోట్ల రూపాయలు అందజేశారని, వాటి వివరాలను దాయడంతో సుప్రీంకోర్టుకు సిపిఎం పోయిందని, ఆ వివరాలను బహిరంగపరచాలని మా పార్టీ డిమాండ్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. తీరా ఎన్నికల ముందే సీఏఏ చట్టాన్ని ముందుకు తెచ్చి బిజెపి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తుందని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు వివిధ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న దగ్గర గవర్నర్ల వ్యవస్థను ప్రయోగించి ఆ రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన బిల్లులను ఆమోదించడం లేదని అన్నారు. భాజపా తిరిగే అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగం, నిఘా సంస్థలు మరింత నిర్వీర్యమవుతాయని చెప్పారు. తెలంగాణలో రజాకార్ సినిమా పేరుతో హిందూ, ముస్లింల మధ్య గొడవ సృష్టించడానికి బిజెపి ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో భువనగిరి స్థానం నుండి సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని చెప్పారు. భువనగిరి సిపిఎం అభ్యర్థిగా మహమ్మద్ జహంగీర్‌ను ప్రకటించినట్లు తెలిపారు. భువనగిరి నుండి మా అభ్యర్థి జహంగీర్ ప్రచారం ప్రారంభించినట్లు తెలిపారు. సిపిఎం, సిపిఐ కు భిన్న అభిప్రాయాలు లేవని పరస్పర సహకారంతోనే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఓటమి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. కాంగ్రెస్‌తో సర్దుబాటు ఉంటే మంచిదని సిపిఎం భావిస్తుందని తెలిపారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐతో సర్దుబాటు చేసుకోవడం ద్వారా బిజెపిని నిలువరించడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వ గృహాలలో పేదలు వేసుకున్న గుడిసెలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు ఇచ్చి ఐదు లక్షలతో పాటు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రధాని ఆవాస్ యోజన పథకం కింద మరో 10 లక్షలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తమకు ఇల్లు, ఇంటి స్థలం వస్తుంది అని ఆశతో పేదలు కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు వేసి గెలిపించుకున్నారని వారి ఆశలు వమ్ము చేయవద్దని అన్నారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణ భవిష్యత్తుపై మనుగడపై పునరు నిర్మాణం పై మరమ్మత్తుల కోసం రాష్ట్రస్థాయిలో నిపుణుల కమిటీ వేయాలని కోరారు. నిపుణుల కమిటీ తో పాటు మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో ప్రజలకు అనేక అనుమానాలు సందేహాలు ఉన్నాయని ప్రాజెక్టు డిజైనింగ్ లోపాలు నిర్మాణంలో అవినీతి బిల్లుల చెల్లింపులు అక్రమాలు తదితర అంశాలను వెలికి తీసేందుకు న్యాయవిచారణ కమిటీ వేయాలని జూలకంటి డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రబిలో వేసిన వరి పంట చాలావరకు కోతలు మొదలైనప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన మధ్య దళారిలకు అమ్ముకుంటున్నారని, తగిన ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రావడం లేదన్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన బోనస్ కూడా ఈ సీజన్ నుండే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా వేసిన పంటలు సగానికి పైగా ఎండిపోతున్నాయని సాగునీరు అందక రైతులు ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. ఇంకా వేసవి ప్రారంభం కాకముందే అక్కడక్కడ మంచినీటి ఎద్దడి ఏర్పడుతుందని, మంచినీటి ఎద్దడి నివారణకు సాగర్ ఎడమ కాలువ, ఏఎంఆర్పి ద్వారా చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే విషజ్వరాలు కొన్ని గ్రామాలలో వచ్చినాయని గుర్తు చేశారు ఆ గ్రామాలలో ప్రభుత్వం వెంటనే మెడికల్ క్యాంపులు నిర్వహించి కావలసిన వైద్య సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, బండ శ్రీశైలం, కందాల ప్రమీల, సిహెచ్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# దానం నాగేందర్‌తో కర్రె వీరయ్య



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : సికింద్రబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపికైన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ను శుక్రవారం గుట్ట మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత కర్రె వీరయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి లడ్డూ ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అధిష్టానం కోరితే భువనగిరి ఎంపీ టికెట్ గురించి ఆలోచిస్తాం

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

- ఎవరెన్ని కుట్రలు పన్నినా కోమటిరెడ్డి బ్రదర్స్ డ్యామేజ్ తగ్గదు
- కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- భువనగిరి పార్లమెంట్ టికెట్ బిసిలకు ఇస్తే బాగుంటుంది
- టికెట్ విషయంలో తప్పుడు ప్రకారం చేయడం బాధాకరం



మునుగోడు, మేజర్‌న్యూస్ : అధిష్టానం కోరితే భువనగిరి ఎంపీ టికెట్ గురించి ఆలోచిస్తాం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా కోమటిరెడ్డి బ్రదర్స్ డ్యామేజ్ తగ్గదన్నారు. శుక్రవారం మునుగోడులోని తన వ్యక్తి గత క్యాంప్ కార్యాలయములో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ నా భార్య కోమటి రెడ్డి లక్ష్మి కోసం భువనగిరి పార్లమెంటు టికెట్‌ను ఆశించుట లేదన్నారు. కనీసం దరఖాస్తు కూడా చేసుకోలేదన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరిగేటప్పుడు కూడా పాత్రికేయులతో చిచ్ చాట్‌లో చెప్పాను అన్నారు. భువనగిరి పార్లమెంటు టికెట్ బిసిలకు ఇస్తే బాగుంటుంది అని నా వ్యక్తిగత అభిప్రాయం అన్నారు. కొందరూ వ్యక్తులు కావాలని నా మీద నా సోదరుని మీద దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. అధిష్టానం సర్వే చేసి ప్రజల మనసులలో భువనగిరి పార్లమెంటు స్థానం గురుంచి ఎవరికి ఇస్తే బాగుంటుంది తెలుసుకుంటే మంచిది అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో నా సోదరుడు, మేము ఎన్నో త్యాగాలు చేశామన్నారు. ఎన్నో వేల సామాజిక కార్యక్రమాలతో పేద ప్రజలకు సేవ చేశానన్నారు. ఉప ఎన్నికల్లో గాని సాధారణ ఎన్నికలో నా భార్య లక్ష్మి విస్తృతంగా పర్యటన చేసి గెలుపు బాగస్వామి అయింది అన్నారు. కోమటి రెడ్డి సోదరులు పదవుల కోసం ఏనాడూ కూడా పాకులడాలేదన్నారు. కరోనా సమయంలో ఎంతో మంది పేద ప్రజలకు 50 వేల సరుకులు అందించామన్నారు.భువనగిరి పార్లమెంట్ స్థానం కోరడంలో ఏమాత్రం నిజం లేదు అన్నారు. అధిష్ఠానం కోరితే తప్ప కోమటిరెడ్డి లక్ష్మి ని పోటీలో నిలుపము అని స్పష్టం చేశారు.భువనగిరి పార్లమెంటు స్థానం గురుంచి పోటీ చేయమని కొన్ని లక్షల మంది కార్యకర్తలు అభిమానం పార్టీలకు అతీతంగా కోరుకుంటున్నారన్నారు. కొంత మంది వ్యక్తులు టికెట్ విషయంలో తప్పుడు ప్రకారం చేయడం బాధాకరం అన్నారు.తెలంగాణలో కెసిఆర్ గద్దె దించడంలో నా ఆశయం, నా లక్ష్యం నెరవేరింది అన్నారు.రాబోయే మంత్రి వర్గ విస్తరణలో తప్పకుండా నాకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తారని హామీ ఇచ్చారనీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సేవ చేయడమే లక్ష్యం అన్నారు. పార్టీ అదేశిస్తే 17 పార్లమెంట్ స్థానాలలో గెలుపు కొరకు ప్రచారం చేస్తా అన్నారు. భువనగిరి పార్లమెంటు స్థానం రాష్ట్రంలో నే ఎక్కువ మెజారిటీ వచ్చే విధంగా కృషి చేస్తున్నారు. 6 గ్యారంటీ పథకాలను తప్పకుండా ప్రజలకు అందిస్తామన్నారు.తెలంగాణలో 12 నుండి 14 పార్లమెంట్ స్థానాలు గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. గెలిచే అభ్యర్తులకే పార్టీ టికెట్ ఇస్తుంది అన్నారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, చౌటుప్పల్ ఎంపీపీ తాడూరు వెంకట్ రెడ్డి, నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మునుగోడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, నారాయణపురం మాజీ జెడ్పిటిసి వాంకుడోతు బుజ్జి, బోయ దేవేందర్, మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్ వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి

## అంతమ్మగూడెం, దోతిగూడెంలో ఎండిన పంటల పరిశీలన





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : నీరు లేక ఎండిపోయిన పంటలను పట్టించుకోకుండా, పర్యవేక్షించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి మోసం చేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని అంతమ్మ గూడెం, దోతి గూడెం గ్రామాలలో ఎండిపోయిన పంట పొలాలను ఆయనతోపాటు జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బూడిద భిక్షమయ్యగౌడ్, రవీంద్ర నాయక్ ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో రైతులు పండించిన చివరి పంట వరకు నీరు అందించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. నేడు రాష్ట్రంలో లక్షలాది ఎకరాలు కరువుతో, నీరు లేక ఎండిపోతున్న పంటలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్న ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి కూడా పంట పొలాలను సందర్శించలేదని అన్నారు. ప్రతినిత్యం సీఎం ఛాంబర్ లో ఉండే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సమస్యపై సీఎం దృష్టికి ఎందుకు తీసుకెళ్లలేదని ఆయన ప్రశ్నించారు. నాడు ఈ ప్రాంతమంతా ఎంతో సుభిక్షంగా పచ్చని పంట పొలాలతో ఉండేదని,ఇప్పుడు రైతులు వరి పంట పొలాలలో నీరు లేక గొర్రెలను మేపే స్థితికి వచ్చిన ఇంతవరకు స్పందించకపోవడం దారుణం అన్నారు. ప్రభుత్వానికి రైతుల సమస్యలు పట్టవా అని అన్నారు. వెంటనే జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి నష్టపోయిన ప్రతి పంటకు 10 నుండి 15 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్,రైతు సమయమైన సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాటీ సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్, నాయకులు రావుల శేఖర్ రెడ్డి, ముత్యాల మహిపాల్ రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వస్పరి పారిజాత మహేష్, పగిళ్ల రాంరెడ్డి, గోడల ప్రభాకర్, పిసర్ల మహిపాల్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దం శ్రీశైలం, గునిగంటి మల్లేష్ గౌడ్, రాగీరు సత్యనారాయణ, చొప్పరి పాండు, చింతకింది కిరణ్, మందాడి మహేందర్ రెడ్డి, నోముల ఉపేందర్ రెడ్డి, శ్రవణ్ మరియు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి సత్తాచాటాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలువునిచ్చారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన మల్కాజిగిరి పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి తుమ్మల నాగేశ్వర రావు, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిని పట్నం సునీతా మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంత్ రావు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సుధీర్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లు, మల్కాజిగిరి పార్లమెంట్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ నుండి రేవంత్ రెడ్డిని గెలిపించి ఇక్కడి ప్రజలు ఒక మహోన్నతమైన కార్యాన్ని మొదలు పెట్టారని, దాని వల్ల నేడు మన రాష్ట్రానికి పట్టిన చీడ, పీడ వదిలిపెట్టడానికి రేవంత్ రెడ్డికి వెయ్యి ఏనుగుల బలం చేకూరిందన్నారు. నేడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడంలో ప్రధాన పాత్ర పోషించారని, అదే విధంగా ఇప్పుడు కూడా ప్రతి కార్యకర్త సునీతా మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలునిచ్చారు.

## ప్రకృతిని కాపాడుకుందాం భూమిని రక్షిద్దాం.. ఎర్త్ అవర్ సందర్భంగా త్రివేణి విద్యార్థుల ప్రతిజ్ఞ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : స్థానిక త్రివేణి స్కూల్ లో మార్చి 23 న విశ్వవ్యాప్తంగా జరువుకునే ఎర్త్ అవర్ సందర్భంగా భూమిని రక్షిస్తాం భూతాపాన్ని తగ్గిస్తాం అంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ప్రతి సంవత్సరం దాదావు190 దేశాలలో పర్యావరణం పై అవగాహన కల్పించేందుకు ఉద్యమ స్థాయిలో ఆచరిస్తున్న నియమము ఎర్త్ అవర్ అని, ఇది ప్రతి సంవత్సరం మార్చి నెల ఆఖరి శనివారం రాత్రి 8:30 నుండి 9:30 వరకు మన ఉపయోగించే విద్యుత్ పరికరాలు లైట్లు నిలిపి వేయడమే ఎర్త్ అవర్ ముఖ్య ఉద్దేశమని పాఠశాల నిర్వాహకులు సుబ్బారావు, వెంకట్రావు, నళినిలు ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ భూమిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, నీ వంతు నీవుగా కొంత చేసినట్లయితే సమాజమంతా చేసినట్లే అని, ఒకరు ఒకరు కలిపితేనే సమాజం అవుతుంది అని అదే ఎర్త్ అవర్ ముఖ్య లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని మార్చి 23 శనివారం రాత్రి 8:30 నుండి 9:30 వరకు ఉపయోగించని విద్యుత్ ఉపకరణాలను ఆపివేసి భూమిని కాపాడుకునే యజ్ఞంలో అందరం బాధ్యత తీసుకుంటామని సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బి.వి.ఆర్.ఐ.టి హైదరాబాద్‌లో పదవ జాతీయస్థాయి సాంకేతిక ఉత్సవం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బి.వి.ఆర్.ఐ.టి మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల జాతీయస్థాయి సాంకేతిక ఉత్సవం, మేధాన్వేష్ 2కె 24 ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సాంకేతిక ఉత్సవంలో 30 కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంకేతిక పోటీలలో పాల్గొన్నారు. ఈ జాతీయ స్థాయి పోటీలకు 500 మంది ప్రస్తుత సాంకేతిక పైన నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎలుకో కంపెనీ వైస్ చైర్ పర్సన్ వనిత ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ దేశానికి ప్రతిభ గల మహిళలు ఎంతో అవసరమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వి ఎన్ సునీత మాట్లాడుతూ ఈ దశమ సాంకేతిక కార్యక్రమంలో విభిన్నమైన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తదనంతరం మేధాన్వేష్ 2కె24 సమన్వయకర్త డాక్టర్ అమ్రీత మాట్లాడుతూ అన్ని రకాల సాంకేతికతల మీద విద్యార్థులకు అవగాహన కలిగేలా ఈ మేధాన్వేష్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సాంకేతిక ఉత్సవమునకు వివిధ కళాశాలల నుంచి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు.

# నీరు తరిగేది పదిలపర్చుకోవడం మనవిధి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.వెంకటి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తరిగేవిధి అని – నీటిని పదిల పర్చుకోవటం మన విధి అని హైద్రాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డా. వెంకటి అన్నారు. శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా హైదాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డా. వెంకటి మాట్లాడుతూ, నీరు ప్రజలకు నీటి పెద్దలు వలన వచ్చే దుష్పరినామాలను వివరించాలని, వైద్యాధికారులను, సిబ్బందిని కోరారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంటనునిర్మించు కోవటం, ఇంటిలోని నల్లిలను ఆవుచేయటం, పైవులను వెంటనే మరమ్మత్తులను చేయటం ద్వారా నీటి వ్యర్థాన్ని ఆసివేయటం, వంటగది నుండి వచ్చే నీటిని పెరటి మొక్కలను పెంచటం, వర్షపునీటిని నిలువచేసి అవసరాలకు వాడుకోవటం ,మొక్కల ను పెంచటం వంటి చర్యలు చేపట్టడం ద్వారా భావితరాలకు జల వనరుల ను అందించవచ్చని డా. వెంకటి తెలిపారు.

ఈ కార్యక్రమంలో డా పద్మ , డా.రేవతి, అములు (డి ఈఎంఓ) డా. డెమో శ్రీనివాసరావు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వేములయ్యగౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ నాయకులు, అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ల వేములయ్యగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్బీనగర్ నియోజకవర్గంకు చెందిన మాజీ కౌన్సిలర్, కర్మన్‌ఘాట్ అంజన్న ఆలయ కమిటి మాజీ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌తో పాటు కూరెళ్ల వేములయ్యగౌడ్ గురువారం ఏఐసిసి వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపామున్సి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావుల సమక్షంలో టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో కూరెళ్ల వేములయ్యగౌడ్, ఈశ్వర మ్మ యాదవ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వేములయ్యగౌడ్ మార్యాద పూర్వకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్.ఎఫ్.ఐ ఎల్బీనగర్ నూతన కమిటి ఎన్నిక

### అధ్యక్ష, కార్యదర్శులుగా అరుణ్, స్టాలిన్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత విద్యార్ధి సమాఖ్య (ఎస్.ఎఫ్.ఐ ) ఎల్బీనగర్ సర్కిల్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అరుణ్, కార్యదర్శిగా స్టాలిన్, ఉపాధ్యక్షులుగా వేణు, జ్యోతిబాసు, సుమంత్, రమేష్, సహాయ కార్యదర్శిలుగా శివ, నవీన్, శ్రీకాంత్‌లతో పాటు పలువురు కమిటి సభ్యులుగా నియమితులయ్యారని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి. శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి గుండె శికుమార్‌లు మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలపై, స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల కోసం విద్యార్ధి లోకం ఉద్యమ బాట పట్టాలన్నారు. నేడు కార్పోరేట్ కళాశాలలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్ధుల తల్లిదండ్రుల నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తు దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఫీజుల దోపిడితో పాటు పుస్తకాలు, బ్యాగులు అమ్ముతు వ్యాపారం సాగిస్తున్నాయని దీనిని అరికట్టే విధంగా విద్యా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### ఎల్బీనగర్‌లో అత్యధిక ఓట్ల మెజారిటీ అందిస్తాం

### కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నియోజకవర్గం అభ్యర్ధి అయిన పట్నం సునీతమహేందర్‌రెడ్డికి ఎల్బీనగర్ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ అందజేసి గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలన్న ధృఢ సంకల్పాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. పార్లమెంట ఎన్నికలలో భాగంగా మాల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ తుమ్మల నాగేశ్వర్‌రావు అధ్యక్షతన జయలక్ష్మి గార్డెన్స్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, దానికి తోడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న ప్రత్యేక రాయితీలతో కాంగ్రెస్ అభ్యర్ధి సునీతమ్మకు సంపూర్ణ మద్దతు అందుతుందన్నారు. మల్కాజ్‌గిరి నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించుకొని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు సరైన బుద్దిచెప్పాల్సిన అవసర ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

### రాబోయో పార్లమెంట్ ఎన్నికలలో

## హిందూ సమాజం

## 100 శాతం ఓటింగ్‌లో పాల్గోనాలి

**– తోట బానుప్రసాద్**



భువనగిరి మేజర్‌న్యూస్ఃరానున్న పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ పరిదిలోని ప్రతి హిందూ తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని తెలంగాణ ప్రాంత సహకార్యదర్శి తోట బానుప్రసాద్ అన్నారు.యాదాద్రిభువనగిరి జిల్లా విశ్వహిందూ పరిషత్ జిల్లా సమావేశం భువనగిరి పట్టణంలోని బ్రాహ్మణ వాడలో నిర్వహించారు.ఈ సమావేశంలో తెలంగాణ ప్రాంత సహ కార్యదర్శి తోట బానుప్రసాద్ పాల్గోన్ని మాటలాడుతు హిందూ సమాజం రాబోయో రోజులలో హిందూ సమాజ భవిష్యత్ తరాల రక్షణ కోసం పని చేసే ప్రభుత్వం వచ్చే విధంగా 100శాతం ఓటింగ్‌లో పాల్గోనాలని పిలుపపునిచ్చారు.అందుకు విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు సిద్దగా ఉండి పని చేయాలని అన్నారు.రాబోయో రోజులలో క్లిష్ట పరిస్దీతులు ఎదుర్కోన కూడ అందరు ఓటింగ్ లో పాల్గోనే విధంగా చేయాలని అన్నారు.అనంతరం బజరంగ్‌దళ్ రాష్ట్ర కో కన్వీనర్ కన్నబోయిన వెంకట్ మాటలాడుతు హిందూ సమాజం ఎదుర్కోంటున్న దాడులను తిప్పి కొట్టడానికి శక్తివంతులుగా తయారు కావాలని అన్నారు.ఈ మధ్య కాలంలో హిందూ సమాజంపైన అనేక దాడులు జరుగుతున్నాయని,వాటిని వెంటనే తిప్పిట్టాలని పిలుపునిచ్చారు.ఆనంతరం వివిధ మండలాలకు సంబందించిన కమీటిలను వేసినారు. ఈ కార్యక్రమములో జిల్లాలోని అన్ని మండలలకు సంబందించిన నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## 28న బార్

## అసోసియేషన్ ఎన్నికలు

కోదాడ, మేజర్‌న్యూస్ : ఈ నెల 28న బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రధాన ఎన్నికల అధికారి వేజెళ్ల రంగారావు, ఎన్నికల అధికారులు షేక్ జానిపాషా, ఆవుల మల్లిఖార్జునరావులు తెలిపారు. అధ్యక్ష పదవికి ఎస్ ఆర్ కె మూర్తి, నాళం రాజయ్య పోటీలో ఉన్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా గట్ల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శిగా చింతకుంట్ల రాంరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా సరికొండ హనుమంతరాజు, కోశాధికారిగా కోదూరు వెంకటేశ్వరరావు, మహిళా ప్రతినిధిగా ఓరుగంటి ధనలక్ష్మి తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

## ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే

## పౌష్టిక ఆహారం తీసుకోవాలి

గుండాల మేజర్ న్యూస్ః ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టిక ఆహారం తీసుకోవాలి అని మోత్కూర్ ఐసిడిఎస్ సిడిపివో జోష్ణ అన్నారు. శుక్రవారం బ్రాహ్మణపల్లి గ్రామంలో పోషణ పక్వాడలో భాగంగా ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో కాలుష్యాన్ని నివారించేందుకు మనం వాడే నూనె పదార్థాలను రసాయనాలను, ఔషదాలను చెరువులలో కుంటలలో పారే నీటిలో బావులలో భూగర్భంలో కలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గంతలు తీసుకొని ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. బయటికి వెళ్తే ఎండలు మండిపోతున్నాయి మీ ఆరోగ్యం కాపాడుకోవడానికి త్రాగునీరు పండ్ల రసాలు ద్వారా మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు తల్లి, పిల్లలకు కిషోర్ బాలికలకు గ్రామస్తులకు ఆరోగ్యాన్ని సంరక్షించుకునే విధంగా అన్ని రకాల సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యాకూబ్ పాషా భేగం, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఏడబ్ల్యూటిసిహెచ్ మౌనిక ఆశ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జీవకోటికి నీరే ప్రాణాధారం

### భవిష్యత్తు తరాల కోసం ప్రతి నీటి బొట్టును కాపాడాలి

### ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు



చివ్వెంల మేజర్ న్యూస్ః జీవకోటికి నీరే ప్రాణాధారమని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటరావు తెలిపారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఉద్యోగులకు ఇంకుడు గుంతల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఉండేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. మనవులు చేసిప తప్పిదం వల్ల నేడు నీటి సమస్యలు ఎదుర్కొంటున్నాం అని అన్నారు. నీటిని కొనుక్కొని త్రాగే స్థాయికి వచ్చామని, ఉన్న వనరులను జాగ్రత్తగా వాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి నీటి బొట్టుని మనం కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దీనికోసం ప్రతి ఒక్కరు నీటి వృథాగా పోకుండా ఒడసి పట్టుకోవాలని దీనికి ప్రతి ఒక్కరు కంకణ బద్దులై ఉండాలని కలెక్టర్ తెలిపారు. నీరు వృథాగా పోకుండా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని గ్రామ, మండల కేంద్రాలలో సాముహిక ఇంకుడు గుంతలు విరివిగా నిర్మించాలని సూచించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రతి ఒక్కరితో నీరు పోసి మొక్కని కాపాడాలి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి అని నినాదం ఇప్పించారు. అనంతరం ఉద్యోగులతో నీటి ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో మధు సూధన్ రాజ్, జెడ్పిసీఈవో వివి అప్పారావు, మున్సిపల్ కమీషనర్, శ్రీనివాస్, కలెక్టరే ట్‌లో ఏవో సుదర్శన్ రెడ్డి, సూపరిండెంట్ పద్మారావు, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాసరాజ్, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్యాలయంలో

## ప్రపంచ నీటి దినోత్సవం





నేరేడుచర్ల మేజర్ న్యూస్ః ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో ఇంకుడు గుంత తవ్వించి సంరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కమీషనర్ ఏ. అశోక్ రెడ్డి, కార్యాలయం సిబ్బంది, వార్డు అధికారులు, మెప్మా, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ : రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృాఎతం చేయడం ఒక్కటే మార్గం.

## వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి? ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు.

# ఎమ్మెల్యే సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక



శాలిగౌరారం మేజర్ న్యూస్: మండలానికి చెందిన రాష్ట్ర ట్రేడ్ యూనియన్ సంయుక్త కార్యదర్శి చామల వెంకట రమణరెడ్డి పలువురు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చామల సంపత్ కుమార్ రెడ్డి, గూని వెంకటయ్య, కృష్ణమూర్తి, లోడంగి మహేష్, ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హాలియా నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నిక






హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు పర్యవేక్షణలో నూతన చైర్ పర్సన్‌గా రెండో వార్డు కౌన్సిలర్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి. వైస్ చైర్మన్గ ఏడవ వార్డు కౌన్సిలర్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ మున్వీర్ అలీ. మున్సిపాలిటీ కౌన్సిలర్లు. ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి. దగ్గర ఉండి ప్రమాణ స్వీకారం చేయించడం జరిగినది. చైర్‌పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన కౌన్సిలర్లకు. ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, రఘువీర్ రెడ్డి అందరికీ నా ధన్యవాదాలు తెలియపరుస్తూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరగా పని అయ్యేవిధంగా చేస్తానని తెలియపరుస్తున్నాను.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం

నేరేడుచర్ల మేజర్ న్యూస్: నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని చింతకుంట్ల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు కె. నాగార్జునా రెడ్డి అధ్యక్షతన ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి వినియోగం, నీటి ఆవశ్యకత అంశాలపై డ్రాయింగ్, వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి




బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యత, వినియోగం, వివిధ పట్టణాల్లో త్రాగునీటి సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి క్లబ్ ఉపాధ్యక్షుడు కర్రి సూర్యనారాయణ రెడ్డి, సభ్యుడు మాతంగి సైదులు ఉపాధ్యాయుడు ఎస్‌కే ష ఫీ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తాళ్లపల్లి సత్యనారాయణ



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన న్యాయవాది ఆర్యవైశ్య ముద్దుబిడ్డ తాళ్లపెల్లి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఈనెల 20న న్యాయవాదుల సర్వసభ్య సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా రమావత్ పూల్‌సింగ్‌నాయక్ జనరల్ సెక్రెటరీగా ఎండి.పర్వీన్, జాయింట్ సెక్రటరీగా మల్లెపాక రవికుమార్, కోశాధికారిగా బి.ప్రతాప్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం కోర్టులో రెగ్యులర్ జడ్జి లేక అందరూ ఇబ్బందులు పడుతున్నారని న్యాయవాదుల సహకారంతో ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి రెగ్యులర్ జడ్జిని నియమించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా కోర్టు భవన నిర్మాణం కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన తోటి న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు.

# బహుజన వాదం కోసమే కట్టుబడి ఉన్నా

## మేడి ప్రియాదర్శిని


## బిఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఎవరెన్ని ఆశలు పెట్టిన తలోగ్గేది లేదని, బహుజన వాదం కోసమే కట్టుబడి ఉన్నానని, బిఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. బహుజన వాదం అని చెప్పి, నమ్ముకున్న కార్యకర్తలను నట్టింట ముంచి మధ్యలో వదిలేసి వెళ్లిపోయారని, ఆమె అన్నారు. శుక్రవారం నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మేడి ప్రీయదర్శిని మాట్లాడారు. పార్టీలలో నాయకులు వస్తుంటారు, పోతుంటారని, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దని, అందరికీ వెన్నంటుగా ఉండి, అండగా ఉంటానని, బీఎస్పీ పార్టీ నియోజకవర్గం ఇంఛార్జి మేడి ప్రియదర్శిని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు పావిరాల నరసింహ యాదవ్, నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్స్ మునుగోటి సత్తయ్య, చెరుకుపల్లి శాంతి కుమార్, చిట్యాల మండలం అధ్యక్షులు జోగు శేఖర్, రామన్నపేట మండల ఉపాధ్యక్షులుగుని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ, మండల కోశాధికారి గట్టు రమేష్, మండల మహిళా కన్వీనర్, బందెల అనిత, నాయకులు బాలాగోని మల్లయ్య గౌడ్, బుస్సు శ్రీకాంత్, రవి, యోగి, రామ్ కుమార్, బిఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ







యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్ర దాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాం సులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరిం చుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం 16,51,136.

# శ్రీ లక్ష్మి హీరో మోటార్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం

మోత్కూర్ మేజర్ న్యూస్: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మి హీరో మోటార్స్ 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజులుగా నిర్వహిస్తున్న మెగా సర్వీస్, సేల్స్, ఎక్సైంజ్, కార్నివాల్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎస్ఎం ఫంక్షన్ హాల్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ లక్ష్మి హీరో మోటార్స్ అధినేతలు మెట్టు మంగేష్, గణేష్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో రక్తం అందక ఎంతోమంది తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని, అందుకే అత్యవసర సమయాల్లో రక్తం అందించి వారి ప్రాణాలను కాపాడడం కోసం తమ వంతు బాధ్యతగా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదాన శిభిరము నిర్వహించడం జరిగిందని తెలిపారు. కస్టమర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొని రక్తం ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం పట్టణంలో హీరో వాహనాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూర్ మండల శాఖ చైర్మన్ ఓ సత్యనాథ్, జిల్లా డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు చేపూరి అనిల్, పి. ప్రవీణ్ కుమార్, బుస్స రవి, బి. ప్రసాద్, పి. చంద్రారెడ్డి, సుబ్రహ్మణ్య శర్మ, పి. మచ్చేందర్, టి. శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

